APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ మంగళవారం 18 ఆగస్టు 2026 సంపుటి: 01 సంచిక :83 పేజీలు : 04 వెల: 2-00/-

## ఎన్‌టీఏలో సమూల సంస్కరణలకు ఆదేశాలు

- పరీక్షల భద్రతపై కేంద్రం కఠిన నిర్ణయాలు
- 50 మందికిపైగా సిబ్బంది తొలగింపు
- కొత్త సాంకేతిక నిపుణుల నియామక ప్రక్రియ
- పరీక్షా వ్యవస్థపై సమగ్ర ఆడిట్‌కు ఆదేశం



న్యూఢిల్లీ, ఆగస్టు 17 : జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) పనితీరులో సమూల మార్పులు తీసుకురావాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆదేశించారు. ఇటీవల పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివాదాలు, భద్రతా లోపాల నేపథ్యంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ మరియు ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్‌టీఏలో చేపట్టిన సంస్కరణలపై అధికారుల నుంచి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. సంస్థలో పనిచేస్తున్న 50 మందికిపైగా సిబ్బందిని ఇప్పటికే తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, సమర్థత పెంచే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సంస్థలో సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేయడానికి పది కొత్త కీలక నాయకత్వ పదవులను సృష్టించినట్లు వెల్లడించారు. సాంకేతిక విభాగం, ఆర్థిక నిర్వహణ, సమాచార భద్రత, పరీక్ష భద్రత, పరిశోధన, మానసిక ప్రమాణాల రూపకల్పన వంటి విభాగాలకు నిపుణులను నియమించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. సైబర్ భద్రత, ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షల విశ్వసనీయత వంటి ప్రత్యేక రంగాల్లో ప్రైవేటు రంగ నిపుణులను కూడా తీసుకువస్తున్నట్లు అధికారులు వివరించారు. పరీక్షల నిర్వహణలో అత్యాధునిక సాంకేతికతను వినియోగించి భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించిన గోప్య కార్యకలాపాల వ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించాలని మంత్రి ఆదేశించారు. ప్రత్యేక భద్రతా గదులు, బయటి నెట్‌వర్క్‌లకు అనుసంధానం లేని కంప్యూటర్ వ్యవస్థలు, పరికరాల భద్రతా నిబంధనలను అత్యవసర ప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. ఇప్పటికే అమలులో ఉన్న పరీక్షా నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరీక్షా ప్రక్రియలపై సమగ్ర ఆడిట్ నిర్వహించి, తీసుకున్న సరిదిద్దే చర్యలపై పూర్తి నివేదిక సమర్పించాలని ఎన్‌టీఏకు కేంద్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా నిర్వహించే పోటీ పరీక్షలపై విద్యార్థుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.



## మెగా డీఎస్సీపై మండలిలో దుమారం

- వాయిదా తీర్మానం తిరస్కరణ వివాదం
- సీబీఐ విచారణకు వైసీపీ డిమాండ్
- లోకేశ్ రాజీనామాపై ప్రతిపక్ష పట్టుబాటు

అమరావతి, ఆగస్టు 17 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు సోమవారం మెగా డీఎస్సీ అంశంపై తీవ్ర వాగ్వాదాలు, నిరసనల మధ్య ప్రారంభమయ్యాయి. టీచర్ నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. ఈ వ్యవహారంపై సమగ్ర చర్చ జరపాలని, ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, మెగా డీఎస్సీ నియామకాల ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలు, స్పోర్ట్స్ కోటా కేటాయింపుల్లో జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. నిజాలు వెలుగులోకి రావాలంటే కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాల్సిందేనని స్పష్టం చేశారు.

డీఎస్సీ అంశంపై వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి చైర్మన్ తిరస్కరించడంతో సభలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో నిరసన తెలిపారు. ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని, మెగా డీఎస్సీ పేరుతో యువతను నిరాశపరిచిందని విమర్శించారు. సభలో ప్రతిపక్ష సభ్యుల నిరసనలతో కొంతసేపు కార్యక్రమాలు అంతరాయం కలిగాయి. పరీక్షలు రాయకపోయిన వారికి కూడా ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలు వస్తున్నాయని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఉద్యోగాల కేటాయింపులకు సంబంధించి బయటకు వచ్చిన ఆడియో టేపులపై కూడా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ఈ ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షం లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వం చర్చను తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

## నాగబాబుకు కీలక బాధ్యతలు అప్పగింత

**ఏపీ గ్రీన్ కమిటీ చైర్మన్‌గా నియామకం**

**కేబినెట్ హోదాతో అధికారిక ఉత్తర్వులు**

**పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి**

**రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపే లక్ష్యం**



అమరావతి, ఆగస్టు 17 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జనసేన ఎమ్మెల్సీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబును ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. నాగబాబుకు కేబినెట్ హోదా కూడా కల్పించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం విస్తరణ, అటవీ సంపద అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రీన్ కార్యనిర్వాహక కమిటీకి నాగబాబు నాయకత్వం వహించనున్నారు. ప్రభుత్వ పర్యావరణ విధానాల అమలులో కమిటీ కీలక పాత్ర పోషించనుంది.

రాష్ట్రవ్యాప్తంగా మొక్కల పెంపకం, అటవీ విస్తరణ, పర్యావరణ సమతుల్యత పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను పర్యవేక్షించడం కమిటీ ప్రధాన బాధ్యతగా ఉండనుంది. వివిధ శాఖల సమన్వయంతో చేపట్టే హరిత కార్యక్రమాల అమలును కూడా కమిటీ పరిశీలించనుంది. నాగబాబు సారథ్యంలో కమిటీ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ పచ్చదనం పెంపొందించే కార్యక్రమాల పురోగతిని సమీక్షించనుంది. భారీ స్థాయిలో చేపట్టే మొక్కల నాటే కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించనుంది.

పర్యావరణానికి మేలు చేసే కొత్త కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే హరిత కార్యక్రమాల రూపకల్పనలో కమిటీ కీలక సూచనలు చేయనుంది. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించే చర్యలపై కూడా కమిటీ దృష్టి కేంద్రీకరించనున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. పచ్చని ఆంధ్రప్రదేశ్ నిర్మాణ లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ బలమైన వేదికగా నిలవనుంది. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి, అటవీ విస్తరణ వంటి అంశాల్లో కమిటీ చురుకైన పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## మెగా డీఎస్సీపై సీఎం సవాల్

- పారదర్శకంగా ఉపాధ్యాయ నియామకాలు
- 148 రోజుల్లో పోస్టుల భర్తీ
- వైసీపీ ఆరోపణలపై విమర్శలు
- వైసీపీ కి ధైర్యం ఉంటే శాసనసభకు వచ్చి చర్చించాలి



అమరావతి, ఆగస్టు 17 : మెగా డీఎస్సీ నియామకాలలో ఒక్క డీవియేషన్ కూడా జరగలేదని, పూర్తిగా ప్రతిభ ఆధారంగానే నియామక ప్రక్రియను నిర్వహించామని ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో స్పష్టం చేశారు. డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ ప్రేరేపితమైనవేనని విమర్శించారు. ఆరోపణలు చేసే వారు ధైర్యం ఉంటే శాసనసభకు వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. ప్రభుత్వం చేపట్టిన నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగిందని, యువతకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, నైపుణ్యాలు అందించడం ద్వారానే రాష్ట్ర భవిష్యత్తు బలోపేతం అవుతుందని చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ హయాంలోనే విద్యా సంస్కరణలకు పునాది పడిందని, అనంతరం తమ ప్రభుత్వాలు విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాయని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయని వారు ఇప్పుడు డీఎస్సీపై విమర్శలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. విద్యారంగ అభివృద్ధికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ప్రక్రియను ప్రారంభించి, 15,941 ఉపాధ్యాయ పోస్టులను కేవలం 148 రోజుల్లోనే భర్తీ చేశామని ముఖ్యమంత్రి వివరించారు. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు, రిజర్వేషన్ల అమలు, పరీక్షల నిర్వహణ నుంచి ఫలితాల విడుదల వరకు ప్రతి దశను కట్టుదిట్టంగా నిర్వహించామని చెప్పారు. 154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించి, పూర్తిగా మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో ఎంపికలు చేపట్టామని వెల్లడించారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ అందుబాటులో ఉంచామని తెలిపారు. డీఎస్సీ అమలులో ఎక్కడా అన్యాయం జరగకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని చంద్రబాబు పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిశీలన కోసం జోనల్ స్థాయి కమిటీలు, రాష్ట్ర స్థాయి కమిటీలు, అప్పీలేట్ అథారిటీని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరించామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. డీఎస్సీపై వైసీపీ చేస్తున్న విమర్శలు రాజకీయ కుట్రలో భాగమని ముఖ్యమంత్రి ఆరోపించారు. తప్పుడు ప్రచారాలు, ఫేక్ నిరసనల ద్వారా ప్రజల్లో అనుమానాలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. అయితే డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులే స్వయంగా ముందుకు వచ్చి నియామకాలు పారదర్శకంగా జరిగాయని చెబుతున్నారని గుర్తు చేశారు. ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన యువతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇది వారి కృషిని కించపరచడమేనని విమర్శించారు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించడం ప్రభుత్వ ధర్మమని చంద్రబాబు స్పష్టం చేశారు. నిజంగా ఆధారాలు ఉంటే శాసనసభకు వచ్చి చర్చించాలని, బయట ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయ నియామకాల విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయి బాధ్యతతో వ్యవహరించిందని, రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎలాంటి రాజీ ఉండదని చెప్పారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తూ భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సంస్కరణలను కొనసాగిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు

## నౌకాదళానికి సీ గార్డియన్ డ్రోన్లు

- రూ. 1,943 కోట్ల ఒప్పందంపై సంతకం
- 30 నెలల పాటు రెండు డ్రోన్ల లీజు
- సముద్ర భద్రతకు మరింత బలం
- హిందూ మహాసముద్రంపై నిఘా సామర్థ్యం పెంపు

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : భారత నౌకాదళ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు చెందిన జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ సంస్థతో రెండు ఎంక్యూ-9బీ సీ గార్డియన్ అధిక ఎత్తులో దీర్ఘకాలం పనిచేసే మానవరహిత వైమానిక వ్యవస్థల లీజుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం విలువ సుమారు రూ. 1,943 కోట్లుగా ఉంది. ఈ ఒప్పందం ప్రకారం భారత నౌకాదళం 30 నెలల కాలపరిమితి వరకు రెండు సీ గార్డియన్ డ్రోన్లను వినియోగించుకోనుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ వ్యవస్థలు సముద్ర ప్రాంతాల్లో నిఘా, సమాచార సేకరణ, భద్రతా పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించనున్నాయి.



# ఎ.డీ.సిసి.బి ద్వారా 'వన్ టైమ్ కాంప్రమైజ్ సెటిల్‌మెంట్ పథకంపై ప్రత్యేక సమీక్షా సమావేశం

## ఏ డి సి సి చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి..



అనంత సూర్య:ఆగస్టు, 17: అనంతపురం: అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఎ డీసీసీబీ శాఖలు మరియు అనుబంధ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పరిధిలో మొండి బాకీల శాతాన్ని తగ్గించడమే లక్ష్యంగా "కాంప్రమైజ్ సెటిల్‌మెంట్ స్కీమ్" వినియోగంపై ప్రత్యేక అవగాహన మరియు సమీక్షా సమావేశం నిర్వహించారు.

లిఈ సమావేశం ముఖ్యఅతిథి ఉమ్మడి అనంతపూర్ జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి విజయ్ కుమార్, జనరల్ మేనేజర్లు కె. విజయ్ చంద్రారెడ్డి, కె. సురేఖా రాణి, మరియు డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎ.బి. రామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ప్రధాన ముఖ్యాంశాలు:

సమీక్షించిన శాఖలు: 1వ రోడ్డు , పాత ఊరు రామ్‌నగర్. మరియు పామిడి బ్రాంచ్‌లతో పాటు వాటి పరిధిలోని ల స్థితిగతులను సమగ్రంగా సమీక్షించారు. పాల్గొన్న ప్రతినిధులు: సంబంధిత శాఖల బ్రాంచ్ మేనేజర్లు, సూపర్‌వైజర్లు, ప్యాక్స్ సీఈఓలు మరియు ప్యాక్స్ అధ్యక్షులు ఈ సమావేశంలో హాజరయ్యారు. ప్రధాన అజెండా: బ్యాంక్‌లో పెరిగిపోయిన ఎన్‌పిఏ లను గణనీయంగా తగ్గించడం మరియు రుణాలు తీసుకుని బాకీ పడిన రైతులకు, డిఫాల్టర్లకు ఊరట కలిగించే కాంప్రమైజ్ సెటిల్‌మెంట్ స్కీమ్‌ను గరిష్టంగా వినియోగించుకునేలా ప్రోత్సహించడం. ఈ సందర్భంగా పర్సన్ ఇన్-చార్జ్ ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ, సహకార రంగ బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రవేశపెట్టిన కాంప్రమైజ్ సెటిల్‌మెంట్ పథకంపై ప్రతి ప్యాక్స్ పరిధిలో విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. రుణాలు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న రైతులు, ఖాతాదారులు ఈ పథకం ద్వారా లభించే వడ్డీ మినహాయింపులు మరియు సడలింపులను ఉపయోగించుకుని తమ రుణ ఖాతాలను వెంటనే పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

సమర్థవంతంగా వసూళ్లు చేపట్టి ఎన్‌పిఏలను తగ్గించడంలో బ్రాంచ్ మేనేజర్లు, సూపర్‌వైజర్లు మరియు ప్యాక్స్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

# ఈనెల 22న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన..!

అనంత సూర్య: అనంతపురం, ఆగస్టు 17 : ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్దరాంపురం గ్రామాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి స్థల పరిశీలన చేశారు. సోమవారం బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పా-ఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ల వద్ద మరియు సిద్దరాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, పరిసర ప్రాంతాలను, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల జనాభా, ఇళ్ల వివరాలు, ఆయా పంచాయతీలలో ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు, స్వచ్ఛ రథంలు, రోజు చెత్త సేకరణ, కమ్యూనిటీ సోక్ పిట్లు, మ్యాజిక్ డ్రైన్స్, కంపోస్ట్ పిట్లు, కిచెన్ గార్డెన్, స్వచ్ఛంధ్ర కింద క్లీనింగ్ యక్టివిటీలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, హెలీప్యాడ్ ఏర్పాటు, సభా కార్యక్రమం కోసం అవ-సరమైన స్థలం కోసం పలుచోట్ల పర్యటించి పలు వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆయా భూములకు సంబంధించి జియో కోఆర్డినేట్స్, సరిహద్దులు, ఇతర వివరాలకు సంబంధించి వెంటనే నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ సునీత, ఆయా శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# రెండేళ్లలో రాప్తాడు కోసం 3వేల కోట్లు

అనంత సూర్య, ఆగస్టు. 17: అనంతపురం: రెండేళ్ల మన కూటమి ప్రభుత్వ పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో 3వేల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రి లోకేష్ ను ఆయన ఛాంబర్ లో ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఆమె వేయించిన ప్రచార పత్రాన్ని అందజేశారు. అందులో ఉన్న అంశాలను చూసి.. పలు ప్రాజెక్టుల గురించి ప్రత్యేకంగా ఆరా తీశారు. ఇందులో ప్రధానంగా సంక్షేమానికి గాను రూ.1208.65 కోట్లు, అభివృద్ధి కోసం రూ.1700.74 కోట్లు.. మొత్తం రూ.2919.39 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మాత్రమే రూ.433కోట్లు, మహిళల రుణాలుకు రూ.516కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.136కోట్లు తల్లికి వందనంకు రూ.110 కోట్లు అందజేసినట్టు చెప్పారు. జీడిపల్లి రిజర్వాయర్ నుండి పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ నిర్మాణంతో పాటు సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం, నియోజకవర్గంలో ఇతర చెరువుల మరమ్మత్తులు కొరకు 810 కోట్లకు అనుమతులు మంజూరయ్యాయన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లకు 70కోట్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.11కోట్లు, 220 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్టు వివరించారు. ఒక నియోజకవర్గానికి రెండేళ్లలో 3వేల కోట్లు కేటాయించడం అనేది చిన్న విషయం కాదని.. ఈసందర్భంగా మంత్రి నారా లోకేష్ అన్నారు. నియోజకవర్గం కోసం కమిట్మెంట్ తో పని చేస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధి దిశగా వెళ్లాలని మంత్రి లోకేష్ సూచించారు...



# ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని కోరితే సస్పెండ్ చేస్తారా ?

## - వైఎస్సార్సీపీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి




అనంతపురం, ఆగస్టు 17 : చంద్రబాబు ప్రభుత్వం వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల మీదే కాకుండా.. ప్రభుత్వ ఉపాధ్యాయుల మీద సైతం రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ నియంతృత్వ ధోరణికి పాల్బడుతున్నారని వైఎస్సార్సీపీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి విమర్శించారు. వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్టీఏ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పి.అశోక్ కుమార్ రెడ్డిని, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌నాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు అమర్నాథ్ రెడ్డి, కడప జిల్లా ఎస్టియు నాయకులు సంగమేశ్వర్ రెడ్డిని నిష్కారణంగా సస్పెండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన టెట్ (టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్)ను రద్దు చేయాలని ఢిల్లీలో ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించడమే తప్పుగా భావించి సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. టెట్ రద్దు చేయాలని కోరితే.. డీఎస్సీపై ఫిర్యాదు చేశారని తప్పుడు ఆరోపణ చేసి చర్యలు తీసుకుని కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆవేదన చెందారు. డీఎస్సీపై ఫిర్యాదు చేసినట్లు ఏవిధమైన ఆధారం లేకుండానే ఏకపక్షంగా వ్యవహరించి అశోక్ కుమార్ రెడ్డి, ఇతర నాయకులపై చర్యలు తీసుకున్నారన్నారు. లక్షలాది మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు టెట్ అర్హత తప్పనిసరి చేస్తూ.. ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. టెట్ అర్హతను మినహాయింపు ఇచ్చి ప్రభుత్వ ఉపాధ్యాయులను కాపాడాల్సిన ప్రభుత్వం.. ఇబ్బందులకు గురిచేస్తోంటే.. వైఎస్సార్ టీఏ, ఇతర సంఘ నాయకులు విన్నవించడం నేరంగా భావిస్తున్నారంటే చంద్రబాబు ప్రభుత్వం ఎంత సంకుచిత మనస్తత్వంతో ఉందో అర్థం చేసుకోవచ్చునని ఎద్దేవా చేశారు. వైఎస్సార్టీఏ నాయకులపై మంత్రి లోకేష్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కేంద్ర మంత్రిని కలిస్తే నీకు ఉలుకెందుకని ప్రశ్నించారు. అమ్మ పెట్టదు.. అడుక్కోనివ్వదు అనే చందంగా లోకేష్ వైఖరి ఉందన్నారు. కనీసం నోటీసు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొన్న కడప జిల్లా ఓపెన్ స్కూల్ మాజీ కోఆర్డినేటర్ సాంబశివా రెడ్డి, రాయచోటికి చెందిన శ్రీనివాస రాజు, ఎసఎసఏ సీఎంఓ చంద్రశేఖర్‌లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్ లు పంపిణీ

పోరుమామిళ్ల ఆగష్టు 17: (అనంత సూర్య దినపత్రికప్రతినిధి )పోరుమామిళ్ల పట్టణానికి చెందిన వాసవి, వనిత ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు శనివారం నోట్ బుక్ లు పంపిణీ చేశారు. ఆ సంస్థల అధ్యక్షులు గంగిశెట్టి పవన్ కుమార్, కాకుమాని కృష్ణవేణిల ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులు 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, పి సి చైర్మన్ జల్లి రవికుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ మాట్లాడు తూ... స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ లు పంపిణీ చేసిన సంస్థ ప్రతినిధులకు ఖదీర్ బాష, వెంకటసుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు. రషీద,బీబీ ఫాతిమా, సిరి,మహి, వహీదా,రిజ్వాన తదితరులు స్వాతంత్ర దినోత్సవం గురించి చక్కగా మాట్లాడి అతిథుల అభినం దనలు పొందారు. ఈ కార్యక్రమంలో పీసీ వైస్ చైర్మన్ సుహానా బేగం, ఏబీవీపీ సంస్థ నాయకులు చంద్ర, మనోజ్ కుమార్ వాసవి క్లబ్ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అర్బన్ బ్యాంక్ నందు జాతీయ జెండా ఆవిష్కరణ

అనంతపురం ఆగస్టు 15:(అనంత సూర్య ): భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ కృష్ణ దేవరాయ భవన్ లోనీ అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో దేశభక్తి వాతావరణం నడుమ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జె.ఎల్. మురళీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతికి వందనం చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ జె.ఎల్. మురళీధర్ గారు మాట్లాడుతూ, భారతదేశానికి స్వేచ్ఛను అందించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడు తన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు చింతల భాస్కర్ గారు, జంగం శెట్టి రామాంజినేయులు, డైరెక్టర్లు బావి గడ్డ రమణయ్య , కృష్ణ కుమార్,మాగిశెట్టి చంద్రశేఖర్, గోల్డ్ భాష, వెంకటాద్రి ,రోళ్ళ భాస్కర్, సుబ్రమణ్యం, అనీల్ నాయుడు, సీఈఓ నవీన్ కుమార్, మెనేజర్లు మేఘన, ఖాజా, సతీష్, రాధ, హేమా మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు..

# కే హెచ్‌ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లుగా పలువురు ఎంపిక

అనంతపురం, ఆగస్టు 17 అనంత సూర్య : కనకదాస హెల్పింగ్ ఫౌండేషన్ (కే హెచ్‌ఎఫ్) రాష్ట్ర కో కన్వీనర్లుగా పలువురికి అవకాశం కల్పించినట్లు ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్, చైర్మన్ ఎండీ నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఆరేళ్ల నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, తమ సంస్థకు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మంచి పేరు ఉందన్నారు. తాము చేసిన సేవల వల్లే ఇంతటి గుర్తింపు వచ్చిందన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది విద్యార్థుల చదువు కోసం ఆర్థిక సహాయం అందించి వెన్నుదన్నుగా నిలిచామన్నారు. అంతేకాకుండా అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించామన్నారు. త్వ-రలో 6వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి తాము సైతం అంటూ ముందుకొచ్చిన వారికి రాష్ట్ర కమిటీలో 8 మందికి అవకాశం కల్పించామని తెలిపారు. రాష్ట్ర కో కన్వీనర్లుగా కమతం పరిమళ, వల్లగొండ రామకృష్ణ, కమలకొండ సంతోష్, మదాసి కురుబ సుంకన్న, దాసరి ఆదినారాయణ, బాలగొండ శంకర్, బండి ప్రవీణ్, మర్రిపాటి రమేష్‌లను ఎంపిక చేశారు.




# జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిని కలిసిన చెన్నకేశవరెడ్డి

అనంతపురం : అనంతపురం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిని పామిడి నియోజకవర్గానికి చెందిన పార్టీ జిల్లా సంస్థాగత కార్యదర్శి పామిడి చెన్నకేశవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు చర్చించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలకు అండగా నిలవడం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల రామచంద్ర, పామిడి పట్టణ ఉపాధ్యక్షుడు తుల్లా భాయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోటరీలో మహిళల కు పెద్ద పీఠ..

# వడ్డెర సామాజిక వర్గ మహిళకు ఎమ్మెల్సీ పదవి.



అనంత కలెక్టరేట్ : ఆగస్టు 17 (అనంత సూర్య) అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ కు హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడి మరోసారి రుజువైంది. ఉమ్మడి జిల్లాల్లో ఎంతోమంది ఆశావాహులు ఉన్న.ఎమ్మెల్యే వర్గీయురాలైన వడ్డెర్ల సామాజిక వర్గానికి చెందిన దళవాయి ఆదినారాయణ భార్య రమాదేవికి కీలకమైన ఎమ్మెల్సీ పదవి లభించడం సంచలనంగా మారింది. ఆదినారాయణ మొదటినుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఎమ్మెల్యేగా దగ్గుపాటి వెంకటప్రసాద్ కు టికెట్ కేటాయించడంతో కొంతమంది తెలుగుదేశం నాయకులు పార్టీ ఆఫీసును, చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అయితే ఆదినారాయణ మాత్రం తెలుగుదేశం పార్టీ వీర విధేయుడిగా దగ్గుపాటి ప్రసాద్ గెలుపుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేశారు. నగరంలోని మూడవ క్లస్టర్ ఇంచార్జిగా ఉన్న వెంకటనారాయణ, దగ్గుపాటి ప్రసాద్ కు అత్యంత సన్నిహితుడనే పేరు ఉంది... వడ్డెర్ల సామాజిక వర్గానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకుని పేరు పరిశీలనలోకి వచ్చినా, అయితే ఆయన అసమ్మతి నాయకులతో జతకట్టి తిరుగుతున్నాడని అపవాదు రావడంతో ఆయనను దూరం పెట్టినట్లు తెలుగుదేశం వర్గాలు తెలిపాయి. కాగా అనంతపురం జిల్లా నుంచి సీనియర్ టిడిపి నాయకునికి ఎమ్మెల్సీ బెర్త్ ఖాయమని ఆయన అనుచరులు భావించినా సామాజిక సమీకరణలో భాగంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వడ్డెర్లకు ఎమ్మెల్సీ పదవి కేటాయించినట్లు టిడిపి వర్గాల సమాచారం. రమాదేవికి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడంతో పార్టీ క్రమశిక్షణకు పెద్దపీట వేసిందని రాజకీయ పరిశీలకుల అంచనా. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు సన్నిహితులైన ఆదినారాయణ భార్య రమాదేవికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడాన్ని ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారు జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది. కాగా మంత్రి లోకేష్ ను కలిసి వడ్డెర్ల ఆదినారాయణ ఆయన భార్య రమాదేవి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాగునీటి సమస్యపై కలెక్టర్‌ను కలిసిన ఇండియన్ ఫార్మర్ యూనియన్

అనంత సూర్య బొమ్మనాహాల్: బొమ్మనాహాల్ మండల రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ ఫార్మర్ యూనియన్ ఫార్మర్స్ గవర్నమెంట్ జిల్లా అధ్యక్షులు మున్నా జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ.. బొమ్మనాహాల్ మండలంలో కొన్ని వేల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయని, ఈ ప్రాంత రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని తెలిపారు. అయితే తుంగభద్ర జలాలు సక్రమంగా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందక వేలాది ఎకరాల భూములు సాగుకు నోచుకోకుండా ఉన్నాయని, సొంత భూములు ఉన్నప్పటికీ నీటి సౌకర్యం లేక రైతులు పంటలు సాగు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేయడం వల్ల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. తుంగభద్ర జలాలను సక్రమంగా అందించి బొమ్మనాహాల్ మండల రైతులను ఆదుకోవాలని, వేలాది ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మున్నా జిల్లా కలెక్టర్‌ను కోరారు. సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.



## బాలుడి మిస్సింగ్ కేసును గంటలోనే ఛేదించిన కదిరి టౌన్ పోలీసులు

కదిరి, ఆగస్టు 17:( అనంత సూర్య): డయల్ 100కు వచ్చిన ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగింత

కదిరి పట్టణంలోని వలి సాబ్ కాలనీకి చెందిన ఓ కుటుంబంలో బాలుడు సోమవారం మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. కుమారుడు ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించడంతో పాటు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందిన వెంటనే కదిరి టౌన్ పోలీసులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. టౌన్ సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బ్లూకోర్ట్ సిబ్బంది పిసీ నంబర్ 2541 రమేష్, 271 రఫీ రంగంలోకి దిగి బాలుడి కోసం విస్తృతంగా గాలించారు.



ఈ క్రమంలో కదిరి పట్టణంలోని ఓ పండ్ల వ్యాపారి బండి వద్ద బాలుడు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న బాలుడిని అక్కడి మహిళ గుర్తించి తన వద్దకు తీసుకుని, వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తూ సురక్షితంగా ఉంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు బాలుడిని క్షేమంగా కదిరి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు సమక్షంలో బాలుడిని తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. తప్పిపోయిన తమ కుమారుడిని కేవలం గంట వ్యవధిలోనే గుర్తించి క్షేమంగా అప్పగించిన పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలు ఎక్కడికి వెళున్నారు, ఎవరితో ఉన్నారు అనే విషయాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, చిన్నారుల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. కదిరి టౌన్ పోలీసులు వేగంగా స్పందించి సమన్వయంతో చేపట్టిన గాలింపు చర్యల ఫలితంగా బాలుడు గంటలోపే సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చడం పట్ల డి.ఎస్.పి, మరియు సీఐ సిబ్బందిని అభినందించారు.

## అనంతపురంలో

# నేడు ఉద్యోగ మేళా

అనంతపురం, ఆగస్టు 17: ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో అనంతపురంలో ఈనెల 18న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. ఉప్పరపల్లి రోడ్డులోని ఆర్.డి.టి. స్టేడియం సమీపంలోని ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్‌లో ఉదయం 10 గంటల నుంచి ఉద్యోగ మేళా ప్రారంభం కానుంది. ఈ ఉద్యోగ మేళాలో సుమారు 12 కంపెనీలు పాల్గొని దాదాపు 300 ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయి. పదో తరగతి ఉత్తీర్ణత నుంచి డిగ్రీ, డిప్లొమా, బీటెక్ వరకు విద్యార్హత ఉన్న అభ్యర్థులు హాజరుకావచ్చు. పాస్‌తో పాటు ఫెయిల్ అయిన బీటెక్ అభ్యర్థులు కూడా అర్హులని నిర్వాహకులు తెలిపారు. 19 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు తమ రెజ్యూమే లేదా బయోడేటాతో ఉద్యోగ మేళాకు హాజరుకావాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో కోరారు.

## ఘనంగా ఏపియుడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనంత ప్రెస్ క్లబ్ ఆగస్టు 17:( అనంత సూర్య ) : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపియుడబ్ల్యూజే) 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం అనంతపురం ప్రెస్ క్లబ్ వద్ద ఘనంగా జరిగాయి. యూనియన్ జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ అయుబ్ తో కలిసి కేక్ కట్ చేశారు. మీరు మాట్లాడుతూ 70 సంవత్సరాలలో యూనియన్ సాధించిన విజయాలు, యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలను వక్తలు వివరించారు. రద్దయిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను పునరుద్ధరించాలి. నూతన వేతన మండలిని ఏర్పాటు చేయాలి. పాత్రికేయులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి. పారదర్శకమైన ప్రభుత్వ గుర్తింపు విధానం, సమగ్ర ఆరోగ్య రక్షణ, ప్రమాద బీమా, సంక్షేమ నిధి, పింఛను, అర్హులందరికీ ఇళ్ల స్థలాలు సాధించాలి. మహిళా పాత్రికేయులకు సురక్షితమైన, సమానమైన పని వాతావరణాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాత్రికేయులకు ఇంటి స్థలాలు హెల్త్ కార్డులు పెన్షన్లు ప్రమాద బీమా పాలసీలపై జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐజేయూ సభ్యులు సనప రామకృష్ణ, ఐజేయు మాజీ సభ్యులు మార్కండేయులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పూలశెట్టి చలపతి, జిల్లా ఉపాధ్యక్షులు లోకరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ చౌడప్ప, రెడ్డి, కార్యవర్గ సభ్యులు భూమి రెడ్డి, మల్లేష్, మల్లికార్జున, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.







## యువతికి మెరుగైన వైద్యం కోసం మాట ఇచ్చిన మూడు రోజుల్లోనే ముఖ్యమంత్రి సహాయనిధి 3,50,000 రూ. అందించిన ఎమ్మెల్యే అమిలినేని

( నమస్తే సీమాంధ్ర ). ఆగస్ట్. 17 . కళ్యాణదుర్గం : పార్టీలకు అతీతంగా అందరికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే అమిలినేని వైసీపీ ముఖ్య అనుచరుడి కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుంటే నేనున్నా అంటూ సహాయం చేసిన ఎమ్మెల్యే కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట గ్రామంలోని వైసీపీ ముఖ్య నాయకుడి కుమార్తె పవిత్ర అనే యువతి గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్న విషయం గ్రామస్థులు, కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, పార్టీలకు అతీతంగా అందరికి అండగా నిలబడటమే తన మనస్తత్వం అని నిరూపిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా 3,50,000 రూపాయల ఎల్వోసిని వారి కుటుంబ సభ్యులకు సోమవారం అమరావతిలోని అసెంబ్లీ వద్ద అందజేయడం జరిగింది.



## కనకదాస హెల్పింగ్ ఫౌండేషన్ ఆరవ వార్షికోత్సవం త్వరలో...

అనంత సూర్య, ఆగస్టు, 17: అనంతపురం: కనక దాస హెల్పింగ్ ఫౌండేషన్‌లి వారు గత 6 సంవత్సరాలనుండి అనేక సేవా కార్యక్రమాలు చెప్పటి సమాజం లో మంచి సంస్థ గా పేరు పొందిన జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఫౌండేషన్ సేవలు విస్తరించి అనేక మంది విద్యార్థుల లకి చదుల కోసం ఫౌండేషన్ ద్వారా వారికి హార్దిక సహాయం చేస్తూ వెన్ను దన్నుగా నిలిచింది ఇలాంటి ఫౌండేషన్ లో మేము సైతం అంటూ సమాజం పట్ల బాధ్యత గా మా వంతు సేవా సేవలు అందచేస్తాం అని ముందుకు వచ్చినశీదుకు ధన్యవాదములు తెలుపుతూ గతములో అనేక రకాలుగా ప్రజలకి మన కులస్తులు కు సేవలు అందిస్తూ న్నా వీరికి కె హెచ్ ఫౌండేషన్ గుర్తించి వీరికి లిరాష్టములో కో కన్వీనర్స్ గా కమతం పరిమళ గారిని, వల్లగొండ రామకృష్ణ గారిని, కమలకొండ సంతోష్ గారిని ( సినీమా, సీరియల్స్ యాక్టర్ ), మదాసి కురువ సుంకన్న గారిని, దాసరి ఆదినారాయణ గారిని, బాలగొండ శంకర్ గారిని, బండి ప్రవీణ్ గారిని, డా: మర్రిపాటి రమేష్ గారిని ఎన్నుకోవడం జరిగింది అని డా ఎండీ నాగభూషణం కే హెచ్ ఫౌండేషన్ చైర్మన్ త్వరలో 6 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు సోమవారం ఒక తెలిపారు




## ఈనెల 22న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన

### - కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం, ఆగస్టు 17 :( అనంత సూర్య ): ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్దరాంపురం గ్రామాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి స్థల పరిశీలన చేశారు. సోమవారం బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ల వద్ద మరియు సిద్దరాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, పరిసర ప్రాంతాలను, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల జనాభా, ఇళ్ల వివరాలు, ఆయా పంచాయతీలలో ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు, స్వచ్ఛ రథంలు, రోజు చెత్త సేకరణ, కమ్యూనిటీ సోక్ పిట్లు, మ్యాజిక్ డ్రైన్స్, కంపోస్ట్ పిట్లు, కిచెన్ గార్డెన్, స్వచ్ఛంధ్ర కింద క్లీనింగ్ యక్టివిటీలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, హెలీప్యాడ్ ఏర్పాటు, సభా కార్యక్రమం కోసం అవసరమైన స్థలం కోసం పలుచోట్ల పర్యటించి పలు వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆయా భూములకు సంబంధించి జియో కోఆర్డినేట్స్, సరిహద్దులు, ఇతర వివరాలకు సంబంధించి వెంటనే నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ సునీత, ఆయా శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# జిల్లాలో ఆర్థిక వృద్ధి, వివిధ రంగాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి ఆగస్టు 17:, ( అనంత సూర్య): జిల్లా ఆర్థిక స్థితిగతులు మరియు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగాలు మరియు సేవా రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మట్లాడుతు. జిల్లా ఆర్థిక విశ్లేషణ మరియు నివేదికల సమీక్ష నిమిత్తం ఈ నెల 19, 20 తేదీలలో విజయవాడ నుంచి ప్రత్యేక ప్రతినిధుల బృందం మన జిల్లా సందర్శనకు రానుంది.వివిధ శాఖల వారీగా జిల్లా



తలసరి ఆదాయం, సాధించిన పురోగతిపై సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, మీవీజు యజమానులు మరియు రైతు ఉ త్పత్తిదారుల సంఘాల (ఫీూా) ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు.19, 20 తేదీల్లో జరిగే పర్యటనకు సంబంధించి నిమిషం వారి కార్యక్రమాల పట్టిక సిద్ధం చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ విజయ్ కుమార్,పరిశ్రమ శాఖ అధికారి నాగరాజు,డిఎఒ కృష్ణయ్య,మార్కెటింగ్ ఎడి హాఫిజుల్లా, మైన్స్ శాఖ ఎడి అమీర్ బాషా,జిల్లా వివిధ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# అందరికీ ఇసుక అందుబాటులో ఉంచాలి

ఆగస్టు 17 :( అనంత సూర్య) : జిల్లాలో ఎలాంటి కొరత లేకుండా అందరికీ



ఇసుక అందుబాటులో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ (ఋూజ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, మైన్స్ ఎడి ఆదినారాయణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి గంగాధర్, డిపిఓ నాగరాజునాయుడు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలందరికీ ఇసుక సులభంగా, అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డికాస్టింగ్ పట్టా భూములకు సంబంధించి స్టేట్ క్లియరెన్సెస్ మరియు అనుమతులు తీసుకురావడానికి రెండు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలోని ఓపెన్ సాండ్ రీచ్‌కి సంబంధించి ఇసిసిఎఫ్ అనుమతులు, తదితర క్లియరెన్సులు సాధించడానికి కమిటీ ఆమోదం తెలిపింది. కర్తలపర్తి ఓపెన్ సాండ్ రీచ్‌కు ఇసిసిఎఫ్‌తో సహా అన్ని రకాల అనుమతులు పూర్తి కావడంతో, త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక కొరత లేకుండా, అందరికీ అందుబాటులోనే లభించేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కీ.శే. పల్లె ఉమా జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు





అనంతపురం, ఆగస్టు 17 అనంత సూర్య : శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఫౌండర్, కరెస్పాండెంట్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి సతీమణి కీ.శే. పల్లె ఉమా జయంతిని పురస్కరించుకుని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అన్నారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల అభివృద్ధిలో పల్లె ఉమా సహకారం, ప్రోత్సాహం మరువలేనిదని తెలిపారు. ఆమె అందించిన నైతిక మద్దతు తనకు రాజకీయ, విద్యా రంగాల్లో ప్రజలకు సేవ చేయడానికి ఎంతో బలాన్నిచ్చిందని పేర్కొన్నారు. కీ.శే. పల్లె ఉమా స్మారకంగా ఏర్పాటు చేసిన బాలాజీ సేవా సమితి ఆధ్వర్యంలో పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, పీవీకేకే పాలిటెక్నిక్, శ్రీ బాలాజీ ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ కళాశాలలు, శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ, ఉద్యాన కళాశాలల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు డాక్టర్ బండి రమేశ్ బాబు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ మన్మధేశ్వర రెడ్డి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వైభవ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని కీ.శే. పల్లె ఉమాకి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఆగని ఇసుక అక్రమ రవాణా చూసి చూడనట్టుగా అధికారులు

శింగనమల : ఆగస్టు 17 (అనంత సూర్య): అనంతపురం జిల్లా సింగనమల మండలం ఉల్లికల్లు పెన్నా నది నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.ఇసుక అక్రమ రవాణాపై



పలుమార్లు దినపత్రికల్లో వార్తలు వెలువడుతున్నా "మాకేం సంబంధం అన్నట్టుగా" అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున ఇసుక తరలింపు జరుగుతున్నా ప్రజాప్రతినిధులు సైతం స్పందించకపోవడంపై స్థానిక రైతులు, ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి సమయంలో పెన్నా నది నుంచి ఇసుకను విచ్చలవిడిగా తోడేస్తే భూగర్భ జలాలపై మరింత ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులూ.. మా గోడు వినండి. ప్రజాప్రతినిధులూ.. మా నీటి సమస్యను పట్టించుకోండి పెన్నా నది నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను వెంటనే అడ్డుకుని, భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటకుండా చర్యలు తీసుకోండి" అంటూ రైతులు వేడుకుంటున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటారా? ప్రజాప్రతినిధులు రైతుల సమస్యపై స్పందిస్తారా? లేక ఇసుక అక్రమ రవాణాను చూసీచూడనట్టుగా వదిలేస్తారా? వేచి చూడాలి.

# జిందాల్ కంపెనీలో 'అనంత' నిరుద్యోగులకు నిరాశ



అనంతపురం, ఆగస్టు 17 అనంత సూర్య : జిందాల్ కంపెనీలో అనంత ఉద్యోగులకు నిరాశ మిగిల్చిందని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన గ్రీవెన్స్ పలు అంశాలపై వింత పత్రం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అమృత్ 2.0 పథకం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రూ.1200 కోట్ల రాయలసీమ జిల్లాల్లో తాగు, సాగునీటిని అందించడానికి ప్రారంభించబడిన పథకం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ పథకం కింద పనులను "మేఘ" కంపెనీ కాంట్రాక్టు పనులను దక్కించుకొని దాదాపు 50 శాతం వరకు స్థానికులకు ఉపాధి కల్పిస్తూ సుమారు 60 శాతం మేర పనులను పూర్తి చేసింది. ఆ తర్వాత కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం యథాస్థానంలో ఉన్నా.. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల హవా కొనసాగడం ప్రారంభమైంది. ఈ దశలో సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న జనసేన, తెలుగుదేశం పార్టీలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. "మేఘ" కంపెనీకి ఊతమిస్తూ.. మిగిలిన పనులను పూర్తి చేయడానికి 'జిందాల్' (జెడబ్ల్యూఐఎల్ ) కంపెనీకి 2026 ఫిబ్రవరి– మార్చి నెలలో కాంట్రాక్ట్ ను అప్పగించడంతో " మేఘా" కంపెనీలో పనిచేసిన స్థానిక ఉద్యోగులు ఉన్నపలంగా నిరుద్యోగులు అయిపోయారు. బహుళార్థక కంపెనీలు ఏ ప్రాంతంలో ఎటువంటి పనులు చేపట్టిన స్థానికులకు 70శాతం వాటా ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనను జిందాల్ (జేడబ్ల్యుఐఎల్) కంపెనీ తుంగలో తొక్కింది. అనంతపురం ఉమ్మడి జిల్లాల్లో చేపట్టిన ప్రాజెక్టు ఇంజనీర్లు,సైట్ ఇంజనీర్లు, సూపర్వైజర్లు తదితర సాంకేతిక విభాగంతో పాటు పరిపాలన విభాగంలో ఉద్యోగుల భర్తీ ప్రక్రియలో తమిళనాడుకు పెద్దపీట వేయడంతో పాటు నార్త్ ఇండియన్స్ కు పెద్ద ఎత్తున ఉపాధి కల్పన చేసింది. అదేవిధంగా సబ్ కాంట్రాక్టు అప్పగించడం విషయంలో కూడా 'జిందాల్' కంపెనీ స్థానికేతరులకు ప్రాధాన్యమిస్తూ స్థానికులకు మొండి చెయ్యి మిగిలించింది అన్నారు. దాదాపు ఐదేళ్లపాటు ఈ కంపెనీ అనంతపురం ఉమ్మడి జిల్లాలో పనిచేయనుంది. కరువు జిల్లా అయినటువంటి ప్రాంతం లో స్థానికులు ఎంతో కష్టపడి సాంకేతిక విద్యలో నైపుణ్యం ఉండి కూడా' టీ' కేఫుల్ లో టైంపాస్ చేస్తున్నవారు కొందరైతే.. కుటుంబం గడవడం కోసం ఉపాధి హామీ పథకంలో కూలీలుగా మరికొందరు పనిచేస్తున్నారు. ఇంకొంతమంది అర్హులు పొట్టకూటి కోసం తాము విద్యాభ్యాసం చేసిన కోర్సులకు విరుద్ధంగా బ్యాంకింగ్, ప్రైవేట్ ఫైనాన్స్ రంగాల్లో కలెక్షన్ ఏజెంట్లుగాను.. టీ స్టాల్ నిర్వాకులుగాను.. హోటల్లో వెయిటర్లు గాను పనిచేస్తూ తమ నైపుణ్యానికి సమాధులు కట్టుకుంటున్నారు. ఏ సంస్థ అయినా తాము చేపట్టబోయే ప్రాజెక్టుల్లో పనులను స్థానికులకు సబ్ కాంట్రాక్ట్ ఇవ్వడంతో పాటు కూలీలను కూడా స్థానికులనే తీసుకోవాలన్నారు. అదేవిధంగా మౌలిక సదుపాయాలను విఘాతం కల్పిస్తూ.. వ్యవసాయ భూములను ఆటంకం కలిగిస్తూ.. కొనసాగే పనుల వల్ల వాటిల్లిన నష్టాన్ని వెంటనే పూర్తి చేయాలి. స్థానికులైన బిటెక్, డిప్లమో, ఐటిఐ తదితర సాంకేతిక విభాగాల్లో అర్హత సాధించిన వారికి కచ్చితంగా అవకాశం కల్పించి తగిన రీతిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి కల్పించాలి. ఈ కార్యక్రమంలో వైసిపి యూత్ వింగ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దాదా కలందర్, వైసిపి యూత్ వింగ్ జిల్లా జనరల్ సెక్రెటరీ మణి రాయల్, వైసిపి యూత్ వింగ్ నగర్ వైస్ ప్రెసిడెంట్ బోయ వినీత్, వైసిపి యూత్ వింగ్ నగర వైస్ ప్రెసిడెంట్ ఉదయ్, వైసిపి యూత్ జనరల్ సెక్రెటరీ మసూద్, వైసిపి యూత్ వింగ్ టౌన్ జనరల్ సెక్రెటరీ హర్ష, షేక్షా, అనిల్, విజ్ఞేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సరెండర్ లీవ్స్ పి ఆర్ సి , బకాయిలు వెంటనే చెల్లించాలి హెచ్ ఎన్ ఎస్ ఎస్ గోవిందు

అనంతపురం ఆగస్టు 17:( అనంత సూర్య): అనంతపూర్ కు చెందిన ఎ. గోవిందు, సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ సర్కిల్ నెం.2,



వాటర్ రిసోర్సెస్ డిపార్ట్ మెంట్, ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న వేతన మరియు సేవా ప్రయోజనాలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికీ కి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో కరువు భత్యం బకాయిలు, మధ్యంతర భృతి, వేతన సవరణ సంఘం (గా=జ) పి ఆర్ సి, అంశాలు, సరెండర్ శీట ఎర్నీడ్ లీవ్స్ నగదు చెల్లింపులు మరియు ఇతర పెండింగ్ సేవా ప్రయోజనాలపై ప్రభుత్వం సానుభూతితో సానుకూల దృష్టితో పరిశీలించి వీలైనంత త్వరగా తగిన నిర్ణయాలు తీసుకొని అమలు చేయాలని కోరారు. ఈ వినతిపత్రం ఏ ఉద్యోగ సంఘం తరపున కాకుండా బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగిగా ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతోనే సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గౌరవిస్తున్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమం సమర్థవంతమైన పరిపాలనకు కీలకమని, ఉద్యోగులు సంతృప్తిగా పనిచేసినప్పుడు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఉద్యోగుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని పెండింగ్ లో ఉన్న వేతన మరియు సేవా ప్రయోజనాలపై త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని హెచ్ఎంఎస్ సర్కిల్ టు సీనియర్ అసిస్టెంట్ ఎ. గోవిందు ఆవేదన వ్యక్తం చేశారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405